క్లుప్తంగా

దేవాలయ నిర్మాణానికి విరాళాలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శ్రీ అంకమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయ పునర్నిర్మాణానికి ఆదివారం పలువురు దాతలు విరాళాలు అందజేసినట్లు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. నగరానికి చెందిన సుంకర దుర్గాప్రసాద్ రాధిక దంపతులు రూ. 25వేలు, సుంకర రమేష్ సరస్వతి దంపతులు రూ. 25 వేలు, సుంకర శ్రీనివాసరావు ధనలక్ష్మి దంపతులు రూ.10వేలు అందించినట్లు తెలిపారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

తిరుమలాయపాలెం: పారిశుద్ధ్య కార్యక్రమాల స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా ఆదివారం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. ఆయా వీధులలోని మురుగునీటి కాల్వల్లోని మట్టిని, మురుగు తొలగించి బ్లీచింగ్ చల్లారు. సర్పంచ్ నామా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, ఉపసర్పంచ్ ఆశీర్వాదం పర్యవేక్షణలో కార్యక్రమాలు చేపట్టారు.

పిట్టల రవీందర్ నియామకం హర్షణీయం


మాట్లాడుతున్న హనుమంతరావు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల రవీందర్ ముదిరాజ్‌ను ప్రభుత్వం రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్‌గా నియమించడం హర్షణీయమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు అన్నారు. ఆదివారం సంఘం జిల్లా కమిటీ సమావేశం నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రవీందర్ నేడు హైదరాబాద్‌లో ప్రమాణస్వీకారం చేయనున్నారని, జిల్లా నుంచి ముదిరాజ్‌లు ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ప్రతానపు వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు శీలం పాపారావు, ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొప్పెర జానకిరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మకంటి సైదులు, పగడాల అనంతరాములు, పడిసబోయిన రమేష్, ప్రతానపు రామనాథం, కార్యదర్శులు నార్ల మల్సూర్, కాళంగి మోహన్ రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గొడుగు నాగేశ్వరరావు, ముదిరాజ్ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షుడు అక్కి కోటయ్య, మారబోయిన శ్రీనివాస్, ఉపేందర్, నర్రా శేషయ్య పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన తనయ

నేలకొండపల్లి: తల్లికి కూతురు తలకొరివి పెట్టిన ఘటన మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వడ్డె భాస్కర్ తన కుమార్తెలు చిన్నప్పుడే మృతి చెందాడు. ఈ మేరకు భాస్కర్ భార్య లక్ష్మి పిల్లలను కష్టపడి పెంచి పోషించింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మి ఆదివారం మృతిచెందింది. తనకు ఇరువురు కుమార్తెలు కావడంతో చిన్నకుమార్తె శివాని తల్లికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

నగరంలో సినిమాలు

తిరుమల	కస్టడీ
వినోద	విరూపాక్ష
సాయిరాం	ఫాస్ట్ ఎక్స్
ఆదిత్య	ఉగ్రం
శ్రీనివాస	అన్ని మంచి శకునములే
సుందర్	ది కేరళ స్టోరీ

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	2
వంకాయ	20		10
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	66		20
కాకర	40	చుక్కకూర	2
బీర	40		10
దొండ	16	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	70	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	20	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	24		20
ఆలుగడ్డ	20	కొత్తిమీర	1
చామగడ్డ	40		15
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	50		15

-ఖమ్మం వ్యవసాయం

ఉత్సాహంగా.. ఆసక్తిగా!

కొనసాగుతున్న హ్యాండ్‌బాల్ శిక్షణ శిబిరం

- అత్యధికంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే..
- ఉచితంగా తీసుకొస్తున్న కోటపాడు ఆటోడ్రైవర్



ఖమ్మం స్పోర్ట్స్: హ్యాండ్‌బాల్ క్రీడలో మెళకువలు నేర్చుకుని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించడమే తమ లక్ష్యమంటున్నారు చిన్నారులు! కోచ్ చెప్పిన అంశాలను నేర్చుకుంటూ... క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తున్న చిన్నారులతో నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం కళకళలాడుతోంది. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో భాగంగా పటేల్ స్టేడియంలో ఏర్పాటుచేసిన హ్యాండ్‌బాల్ శిక్షణకు 40 మందికి పైగా విద్యార్థులు వస్తున్నారు. దీంతో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సందడిగా ఉంటోంది.

బాలికలు కూడా..

వేసవి శిబిరానికి 40 మందికి పైగా విద్యార్థులు వస్తుండగా వీరిలో 30 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే కావడం విశేషం. ఇక గురుకుల పాఠశాలలకు చెందిన ఇరవై మంది బాలికలు కూడా ఉత్సాహంగా శిబిరానికి వస్తున్నారు. కాగా, రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామానికి చెందిన విద్యార్థులు అక్కడి ఆటోడ్రైవర్ ఎస్‌కె.లాల్‌మియా ఉచితంగా ఉదయం, సాయంత్రం తీసుకొస్తూ అభినందనలు అందుకుంటున్నాడు. ఇక శిబిరంలో కోచ్ చెబుతున్న మెళకువలతో ఆటపై పట్టు సాధిస్తున్న విద్యార్థులు భవిష్యత్‌లోనూ శిక్షణ కొనసాగిస్తామని.. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోపాల్గొని సత్తా చాటడమే తమ లక్ష్యమని చెబుతున్నారు.


హ్యాండ్‌బాల్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ప్రత్యేక శిక్షణ కోసం ఖమ్మంకు..



మా క్లాస్ వాళ్లందరినీ ఒక్కో క్రీడల్లో ఎంపిక చేయగా నేను హ్యాండ్‌బాల్ శిక్షణకు ఎంపికయ్యాను. ఇక్కడ కోచ్ బాగా నేర్పుతున్నారు. హ్యాండ్‌బాల్ క్రీడ అంటే మొదట్లో తెలియదు. కానీ ఇప్పుడు ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తుండడంతో పట్టు పెరుగుతోంది. మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకుంటా.

– బి.భావన, కారేపల్లి గురుకుల పాఠశాల

రోజూ ప్రాక్టీస్‌కు వస్తున్నా



మాకు పాఠశాలలో ఆటలంటే తెలియదు. ఇక్కడకు వచ్చాక మంచిగా ప్రాక్టీస్ చేయిస్తున్నారు. ఈ శిబిరం పూర్తయి, పాఠశాలలు మొదలయ్యాక కూడా ప్రాక్టీస్ కొనసాగిస్తా. మా స్కూల్‌లోనూ తర్ఫీదు పొందుతూ మెళకువలు నేర్చుకున్నాక రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లాలనేదే నా లక్ష్యం.

– జి.విజ్ఞాన్, కోటపాడు

నేను నేర్చుకోకున్నా..



వేసవి శిబిరం ప్రారంభమైనప్పటి నుంచి రోజూ పిల్లలను ఆటోలో ఉచితంగా తీసుకొస్తున్నా. నాకు క్రీడలంటే ఇష్టం. కానీ నేర్చుకునే అవకాశం లభించలేదు. అందుకే పిల్లలైనా నేర్చుకుంటారనే భావనతో రెండు పూటలా తీసుకుకొస్తున్నా. వారి కోసం వాటర్ క్యాన్ కూడా వెంట తెస్తున్నాం.

– ఎస్‌కే.లాల్‌మియా, ఆటోడ్రైవర్

ఉత్సాహంగా వస్తున్నారు..



ప్రతిరోజు శిక్షణకు 40 మందికి పైగా విద్యార్థులు వస్తున్నారు. తొలుత విద్యార్థులకు ప్రాక్టీస్ బాల్స్‌తో అవగాహన కల్పించి పట్టు పెరిగాక హ్యాండ్‌బాల్‌తో ఆటలో మెళకువలు నేర్పిస్తున్నాం. సీనియర్లు కూడా ఇక్కడే ఉండడంతో వారిని చూసి ఔత్సాహికులు పట్టుదలతో నేర్చుకుంటున్నారు.

– వి.మోహన్, హ్యాండ్‌బాల్ కోచ్

వాసవీక్లబ్ ఆధ్వర్యాన పోటీలు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం 12వ డివిజన్ శ్రీనగర్‌కాలనీలోని ఇండోర్ స్టేడియంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యన షటిల్ బ్యాడ్మింటన్, చెస్ పోటీలు నిర్వహించారు. పోటీలు క్లబ్ జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు, పాలకుర్తి గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించగా విజేతలకు ఆదివారం ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ రేగూరి హనుమంతరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్, ఆర్య వైశ్య సంఘం బాధ్యులు ఎర్రం సుజాత, దారా మల్లికార్జునరావు, నరసింహారావు, గుమ్మడవల్లి శ్రీనివాస్, రాయల విశ్వేశ్వరి, గొల్ల రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ చేపట్టాలి

ఖమ్మంమయూరిసెంటర్: యాదవ, కురుమలకు రాష్ట్రంలో గొర్రెల పంపిణీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతలచెర్వు కోటేశ్వరరావు, తుశాకుల లింగయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ.. గొర్రెల పంపిణీ వెంటనే చేపట్టి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా నాయకులు మామిళ్ళ వెంకటేశ్వర్లు, గుమ్మా నర్సింహారావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, అంగిరేకుల నర్సయ్య, యడ్ల తిరుపతిరావు, గజ్జి సూరిబాబు, భట్టు నర్సింహారావు, దొడ్డ లింగస్వామి, గాయం తిరుపతిరావు, రాజబోయిన సైదులు, చీర్ల రాధాకృష్ణ, మేకల అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు


సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి అజయ్


మంత్రిని సత్కరిస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) బాధ్యులు

- రాష్ట్ర మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మంఅర్బన్: ఖమ్మం కార్పొరేషన్ ప్రతీ డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తుండగా స్థానికులు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దడంలో సహకరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. నగరంలోని 5, 6వ డివిజన్లలో రూ.57లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ ఆదర్శ్‌సురభి, డీసీసీబీ, సుడా చైర్మన్లు కూరాకుల నాగభూషణం, విజయ్, కార్పొరేటర్లు, నాయకులు నాగండ్ల కోటేశ్వరరావు, కోలేటి రాధాకృష్ణ, రమేష్, తొట్టి కొమరయ్య, జోగుపర్తి ప్రభాకర్, కంచర్ల దయాకర్, మాధవరావు పాల్గొన్నారు.

హజ్‌యాత్రికులకు ప్రభుత్వం అండగా..

రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని గొల్లగూడెం ఇదారాతాలీముల్ ఇస్లాం మదార్సాలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జూన్ 7 నుంచి ప్రారంభంకానున్న హజ్ యాత్రలకు బయలుదేరుతున్న హజీలను సత్కరించారు. ఈకార్యక్రమంలో ముఫ్తీ జలాలుద్దీన్, తాజ్, ఖమర్, షౌకత్ అలీ, ఖుర్షీద్ ఫయాజ్ పాల్గొన్నారు.

జర్నలిస్టు కాలనీకి రూ.2కోట్ల నిధులు

ఖమ్మం సహకారనగర్: జర్నలిస్టుల కళ్లలో ఆనందం నింపేందుకే ఇళ్ల స్థలాల కోసం 23 ఎకరాలు కేటాయింపునకు కృషి చేశానని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం భూమి కేటాయిస్తూ కేబినెట్ భేటీలో తీర్మానించడంపై టీయూడబ్ల్యూఏ(ఐజేయూ) నగర కమిటీ ఆధ్వర్యాన ఆదివారం జెడ్పీ హాల్‌లో మంత్రి పువ్వాడకు కృతజ్ఞత సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి రూ.2కోట్లను కేటాయించడమే కాక కేఎంసీ ద్వారా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. నగర కమిటీ అధ్యక్షుడు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేఎంసీ మేయర్ నీరజ, డీసీసీబీ, జెడ్పీ, సుడా చైర్మన్లు కూరాకుల నాగభూషణం, కమల్‌రాజ్, విజయ్‌కుమార్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాంనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావుతో పాటు మాటేటి వేణుగోపాల్, ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, చెరుకుపల్లి శ్రీనివాస్, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, అప్పారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, మంత్రి అజయ్‌కుమార్‌ను టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డితో పాటు సాతుపాటి రాము, వెంకటేశ్వర్లు, శివారెడ్డి, రాంబాబు, రవికుమార్ తదితరులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రిని కలిసిన రేషన్‌డీలర్లు

ఖమ్మం సహకారనగర్: తమ సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరుతూ ఖమ్మం జిల్లా రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాణోతు వెంకన్న, షేక్.జానిమియాలు కోరారు. ఈ మేరకు జెడ్పీలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

తిరుమలాయపాలెం: పిండిప్రోలు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల 1984–85 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. 38 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలను తెలుసుకుని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చామకూరి సురేందర్, పసలాది సత్యనారాయణ, శేషగిరి, తాత కరుణాకర్, వాలూరి సత్యనారాయణ, మధు, జ్యోతి, జ్ఞాన తదితరులు పాల్గొన్నారు.

బరువైనా బాధ్యతగా...!

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఎస్‌బీఐటీ కళాశాలలో మెగా జాబ్‌మేళా ఏర్పాటుచేశారు. ఈ మేళాకు పలువురు మహిళలు చిన్నారులైన పిల్లలతో సహా హాజరయ్యారు. కుటుంబ పోషణలో భాగం పంచుకునేందుకు ఉద్యోగం తప్పనిసరి కావడంతో పిల్లలతో సహా వచ్చిన వారు ఎండవేడి తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ కనిపించారు.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్


కుమార్తెకు నీళ్లు తాగిస్తున్న తల్లి



పిల్లలతో జాబ్‌మేళాకు హాజరైన తల్లులు


ఇంటర్వ్యూ కోసం ఎదురుచూపు..

'స్ప్రింగ్ లైఫ్'లో సమ్మర్ క్యాంప్


సమ్మర్‌క్యాంప్ ప్రారంభిస్తున్న పార్వతిరెడ్డి

ఖమ్మంరూరల్: మండలంలోని కరుణగిరిలో స్ప్రింగ్‌లైఫ్ టెండర్ రూట్స్ పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కుందన, ప్రొఫెసర్ స్ఫూర్తి మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లు ద్వారా విద్యార్థులకు ఉపయోగపడుతాయని తెలిపారు. టీవీలు, సెల్‌ఫోన్లతో సమయం గడపకుండా స్కేటింగ్, సంగీతం, ఈత వంటివి నేర్పించాలని సూచించారు. హార్వెస్ట్ పాఠశాల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు ఆటలకు దూరం కాకుండా వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు కృతజ్ఞతలు


కలెక్టర్‌ను సన్మానిస్తున్న టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు

ఖమ్మం సహకారనగర్: జర్నలిస్టులు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల కల సాకారమవుతున్న సందర్భంగా ఇందుకు కృషి చేసిన కలెక్టర్ వీ.పీ.గౌతమ్, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్‌కు టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను ఆదివారం కలిసిన నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవితో పాటు సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, రజనీకాంత్, రాఘవ, భాస్కర్, గుద్దేటి రమేష్, చక్రవర్తి, రాంబాబు, జానీపాషా, కోటేశ్వరరావు, శ్రీధర్ పాల్గొన్నారు. కాగా, జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కోసం 23ఎకరాల స్థలం కేటాపుంపుపై కేబినెట్‌లో ఆమోదం తెలిపిన సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు సోమవారం సాయంత్రం 4గంటలకు డీపీఆర్‌సీ భవనంలో ఆత్మీయ సన్మానం, కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నట్లు ఆదినారాయణ, రవి తెలిపారు.

ధరలకు అనుగుణంగా కూలి రేట్లు

ఖమ్మం మయూరిసెంటర్: నిత్యావసరాల సరుకుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచినట్టు మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నకిరికంటి సంజీవరావు అన్నారు. ఆదివారం ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇతర జిల్లాల కంటే మన జిల్లాలోనే కూలి రేట్లు తక్కువగా ఉన్నాయన్నారు. ఖమ్మంలో కొందరు బిల్డర్ అసోసియేషన్ సభ్యులు పాత కూలి రేట్లకే సుతార్లు పనిచేయాలని భయభ్రాంతులకు గురిచేయడం, వారిపై దాడి చేయటం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏసీపీకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నగర సుతారి యూనియన్ అధ్యక్షుడు తాడిశెట్టి వీరేశం, మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు


ఆరోగ్య కేంద్రాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముత్తగూడెం, తీర్థాలలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం తల్లంపాడులో ఏకలవ్య విగ్రహాన్ని విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. అధికారులు అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, మట్టా వెంకటేశ్వరరావు, ఆనంద్, శేఖర్‌రావు పాల్గొన్నారు.

నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న రుద్రప్రదీప్

ఖమ్మం మయూరిసెంటర్: ఈ నెల 27న ఖమ్మంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రప్రదీప్ కోరారు. ఆదివారం కార్యాలయంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష వైఖరికి లక్షలాదిమంది నిరుద్యోగులు ఇబ్బందులకు గురయ్యారన్నారు. ప్రశ్నా పత్రాల లీకేజీపై కేటీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని, దీనిపై సిట్టింగ్ జడ్జీ న్యాయ విచారణ చేయాలని డిమాండ్‌తో నిరుద్యోగ మార్చ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, శ్రీనివాస్, షేక్ యాఖుబ్ పాషా, భద్రం పాల్గొన్నారు.

భయభ్రాంతులకు గురిచేయడం సరికాదు

ఖమ్మం మయూరిసెంటర్: పాతకూలీ రేట్లకే సుతారులను పనిచేయాలని కొందరు బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు కార్మికులకు భయ భ్రాంతులకు గురిచేయటం సరికాదని ఖమ్మం జిల్లా తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చీకటి బ్రహ్మం అన్నారు. ఈ మేరకు శ్రీరామ్ నగర్‌లో ఆదివారం నిరసన తెలిపారు. కార్యదర్శి మేముల గోపి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, కుమార్, మధు, పాషా, పాపారావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొన్న వారికి స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ పంపిణీ చేశాయి. గుట్టల బజార్ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మిత్రా ఫౌండేషన్, మహేశ్వరీ జ్యుయలరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ క్యాండిల్ మెమోరియల్ డే


నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

ఖమ్మం వైద్యవిభాగం: ఖమ్మం ప్రధానాస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ మెమోరియల్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి హెచ్ఐవీ, ఎయిడ్స్‌తో మరణించిన వారికి నివాళులర్పించారు. హెచ్ఐవీ సోకిన వారికి మెరుగైన సేవలు అందిస్తున్న ఏఆర్‌టీ సిబ్బందిని సూపరింటెండెంట్ అభినందించారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి


నేలకొండపల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు

నేలకొండపల్లి: రాహుల్‌గాంధీని ప్రధాని చేయటమే రాజీవ్‌గాంధీకి ఘన నివాళని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మండలంలోని రాయగూడెంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు, సేవాదళ్ పాలేరు కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, సూరేపల్లి రవి, యాతాకుల శ్రీనాథ్, నంబూరి నరేష్, వంగూరి బాలాజీ, దనవంతు సంతోష్, గుగులోత్ మోహన్ పాల్గొన్నారు.

కూసుమంచి: కూసుమంచిలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్‌మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, సీనియర్ నాయకులు ఎండీ హఫీజుద్దీన్ ఆవిష్కరించి పూలమాలలేసి నివాళులర్పించారు.

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండలో సర్పంచ్ వాంకుడోత్ విజయదీపక్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు అరివి కట్ల ప్రేమ్ కుమార్, నాయకులు వాంకుడోత్ దీపక్ నాయక్, భూక్యా బద్రు నాయక్, బాబు, ఉపేందర్, బాలు నాయక్ పాల్గొన్నారు.


కూసుమంచి: రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ


రఘునాథపాలెం: మంచుకొండలో..